క్లుప్తంగా

నిధుల మంజూరుపై హర్షం

మహదేవపూర్: మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధికి రూ.30 లక్షలు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు జెడ్పీటీసీ అరుణ మంగళవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని గ్రాంట్ మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు.

నేడు లబ్ధిదారుల ఎంపిక

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండల పరిషత్ కార్యాలయంలో నేడు (బుధవారం) గొర్రెల పంపిణీ లబ్ధిదారుల ఎంపిక ఉందని ఎంపీడీఓ సురేందర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున మండలంలోని గోరికొత్తపల్లి, నిజాంపల్లి, కోనరావుపేట, కొత్తపల్లి(బి), వెంకటేశ్వర్లపల్లి, దుంపిల్లపల్లి, రామన్నగూడెం, తిరుమలగిరి, నారాయణపూర్, ఇజ్జయ్యపల్లి, చిన్నకోడెపాక, జగ్గయ్యపేట, రేపాక, రేపాకపల్లి, రంగయ్యపల్లి, పొనగల్లు, పోచంపల్లి, లింగాల గ్రామాల లబ్ధిదారులు హాజరుకావాలని తెలిపారు.

కమిటీ ఎన్నిక

మహాముత్తారం(మల్హర్): మండలంలో అన్సాన్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీని పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కాసర్ల రాజయ్య, ఉపాధ్యక్షుడిగా నాగుల రమేష్, ప్రధాన కార్యదర్శిగా కంచం రాకేష్, కోశాధికారిగా భుక్య రఘు, కార్యదర్శిగా దూలం రాజును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జగన్ నాయక్, ఎంపీటీసీ స్వప్న రఘు, మండల మహిళ అధ్యక్షురాలు రాజమ్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

మహాముత్తారం(మల్హర్): మండల వ్యాప్తంగా మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను మండలంలోని తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. తాడిచర్ల గ్రామానికి 17, అన్సాన్‌పల్లి 3, చిన్నతూండ్ల 3, దుబ్బపేట 1,ఇప్పలపల్లి 1, కొయ్యూరు 2, మల్లారం 5, పెద్దతూండ్ల 9, రుద్రారం 5, శాత్రాజ్‌పల్లి1, ఎడ్లపల్లి 1 వచ్చినట్లు ఎంపీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ శివ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు..

మహాముత్తారం(మల్హర్): మండలంలోని ఇప్పలపల్లి, అన్సాన్‌పల్లి గ్రామాలకు చెందిన గంట కొమురమ్మకు రూ.18,000, నేతుల కొమురమ్మకు రూ.28వేల విలువ గల సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరైంది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్యలు లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో 'ప్రాథమిక విద్య'



కాళేశ్వరం: మహదేవపూర్ మండలం పలుగుల అంగన్‌వాడీ 2వ సెంటర్‌లో పూర్వ ప్రాథమిక విద్యపై కార్యక్రమం అంగన్‌వాడీ టీచర్ ఒద్ది ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లులు, కార్యదర్శి సమ్మయ్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



టేకుమట్ల: మండలంలోని కుందనపల్లి గ్రామానికి చెందిన దేశెట్టి శాలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులకు విశ్రాంత ఉపాధ్యాయులు సుంకర చందర్‌రావు పరామర్శించి, ఆయన సతీమణి సుంకరి సుగుణమ్మ జ్ఞాపకార్థంగా రూ.5000 ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పొన్నం భిక్షపతిగౌడ్, ఉప సర్పంచ్ దేశెట్టి గోపాల్, వార్డు సభ్యులు, తదితరులు ఉన్నారు.

దుబ్బగూడెంలో..



మహదేవపూర్: మండలంలోని దుబ్బగూడెంకు చెందిన విరవేని సరిత రెండు సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతుంది. దీంతో బాధిత కుటుంబానికి జయశంకర్ ఫౌండేషన్ సభ్యులు చేయూతనిచ్చారు. రూ.5వేలు, 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. సభ్యులు మారుతి, అశోక్, కృష్ణస్వామి, సంపత్, రాకేష్ సభ్యులు పాల్గొన్నారు.

చిట్యాల: జెండా ఆవిష్కరిస్తున్న మల్లయ్య



మహాముత్తారంలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



కాటారం: ఆవిర్భావ వేడుకల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు



టేకుమట్లలో..



బీఆర్‌ఎస్ జెండా పండుగ



పలిమెలలో..



జూకల్‌లో..



మొగుళ్లపల్లి: మేదరమెట్లలో..

గణపురం: బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గణపురం మండలంలో అన్ని గ్రామాలలో బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు బీఆర్‌ఎస్ జెండాలను ఆవిష్కరించి సంబురాలు నిర్వహించుకున్నారు. గణపురం మండలకేంద్రం, చెల్పూరు గ్రామాల్లో పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాలసాని లక్ష్మీనరషింహరావు, సర్పంచ్‌లు దేవేందర్ గౌడ్, మధుసూదన్‌రావు, ఎంపీటీసీలు శివశంకర్ గౌడ్, సుధర్మమల్‌హాల్ రావు, రమాదేవిమధుకర్ పాల్గొన్నారు.



గణపురం: జెండా ఆవిష్కరిస్తున్న గండ్ర జ్యోతి

టేకుమట్ల/రేగొండ/మొగుళ్లపల్లి: టేకుమట్ల, రేగొండ, మొగుళ్లపల్లి మండల కేంద్రాలతో పాటు, ఆయా మండలాల్లోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఆవిర్భావ వేడుకలను బీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ జెండా విష్కరించి సంబురాలు జరుపుకున్నారు.

చిట్యాల: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య ఆధ్వర్యంలో జెండా అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు.

కాటారం: బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం మండల బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. అనంతరం మంథనిలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి పార్టీ సమావేశానికి మండలంలోని తరలివెళ్లారు. బీఆర్‌ఎస్ యూత్ జిల్లా నాయకుడు జక్కు రాకేశ్, పీఏసీఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తోట జనార్దన్, సర్పంచ్ తోట రాధమ్మ, యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ వంగళ రాజేంద్రాచారి, జోడు శ్రీనివాస్, కొండగొర్ల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారం: మంథనిలో మంగళవారం నిర్వహించిన బీఆర్‌ఎస్ సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. అంతకు ముందు మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్‌ఎస్ గ్రాశాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీ జెండాను ఎగురవేశారు.

పలిమెల: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కుమ్మరి పోచమల్లు పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మరోసారి రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వమే రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దింటి మల్లయ్య, బీఆర్‌ఎస్ నాయకులు సూరిబాబు, రమేష్, అనిల్, రవీందర్, శ్రీను, సంతు, గంగారాం, తదితరులు పాల్గొన్నారు.



ఎంపేడులో..



తాడిచర్లలో..



రేగొండ మండలం గూడెపల్లిలో..

'కేంద్రాల' ప్రారంభమెప్పుడో?



మార్కెట్ వద్ద ధాన్యంపై కవర్లు కప్పుతున్న రైతులు

- ఇబ్బంది పడుతున్న రైతులు
- పట్టించుకోని అధికారులు

చిట్యాల: ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎప్పుడు ప్రారంభిస్తారోనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మార్కెట్‌కు తీసువస్తే కనీసం కొనే వారే దిక్కులేరని వాపోతున్నారు. మూడు రోజుల క్రితం గాలిదూమారంతో వర్షం పడడంతో మార్కెట్‌కు తెచ్చిన ధాన్యం కొంత మేరకు తడిసిపోయింది. దీంతో రైతులు తెచ్చిన ధాన్యాన్ని ప్రతి రోజు ఎండకు తిప్పి వేయాల్సిన దుస్థితి నెలకొంది. మార్కెట్ తెచ్చిన ధాన్యం వర్షానికి తడిసిపోతుందనే భయంతో కవర్లు కప్పి ఇంటికి పోవల్సివస్తుంది. కావున సంబంధిత అధికారులు, పాలకులు కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

ప్రతి సారీ కష్టాలు తప్పడం లేదు



ఆరుగాలం కష్టపడి పండించిన పంట తడిసిపోతుందనే భయం వేస్తుంది. ప్రతి సీజన్‌లో రైతులకు ఈ కష్టాలు తప్పడం లేదు. అధికారులు వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి తెచ్చిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి.

– బొల్లి లింగయ్య, రైతు చిట్యాల

కంటి పరీక్షలు చేయించుకోవాలి

పలిమెల: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కురసం బుచ్చక్క అన్నారు. మంగళవారం మండలంలోని ముకునూరులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో 18 సంవత్సరాలు నిండిన వారు ఈ ఉచిత కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆశ వర్కర్లు, ఏఎన్ఎం, పంచాయతీ కార్యదర్శి ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గుండెబోయిన హేమలత, ఎంపీడీఓ ప్రకాశ్ రెడ్డి, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి వినయ్‌కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

నేటినుంచి 'మహా' రైతుల దీక్షలు

కాళేశ్వరం: తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పరిధి మేడిగడ్డలోని లక్ష్మీబ్యారేజీ అవుతలివైపు మహారాష్ట్రలోని సిరొంచ రైతులు తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తు బుధవారం నుంచి నిరవధిక దీక్షలు మళ్లీ ప్రారంభించనున్నారు. గతంలో ముంపునకు గురవుతున్న 128 హెక్టార్ల భూమికి పరిహారం ఇస్తు కొత్తగా ముంపునకు గురైన 1200 ఎకరాలకు సర్వే చేసి పరిహారం అందించాలని పలుమార్లు ప్రభుత్వాన్ని కోరిన ఫలితం లేదు. కాగా, సిరొంచ పరిధిలో గత పది రోజులుగా 144 సెక్షన్ అమలులో ఉంది. దీంతో నలుగురితో దీక్ష చేపట్టాలని అధికారులు ఆర్డర్ జారీ చేశారు. రోజు నలుగురు రైతులతో దీక్షలో సిరొంచ తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించనున్నట్లు రైతులు సూరజ్, రాము, తిరుపతిలు తెలిపారు. మంగళవారం సిరొంచలో పలు అభివృద్ధి పథకాలపై రివ్యూ సమావేశానికి వచ్చిన గడ్చిరోలి ఎంపీ అశోక్‌నేతేను ముంపు బాధిత రైతులు తమ పరిహారం ఇంకా ఇవ్వడం లేదని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. 128హెక్టార్ల భూమికి సంబంధించి ప్రాసెస్ నడుస్తుందని, త్వరలో డబ్బులు వస్తాయని సమావేశానికి తెలంగాణ తరుపున హాజరైన ఇంజనీరు తెలిపారు. రైతులు ఎంపీతో తమకు డబ్బులు వచ్చే వరకు మేడిగడ్డ బ్యారేజీ గేట్లు అన్ని ఎత్తి ఉంచాలి, పంపులతో లిఫ్ట్ చేయద్దని కోరారు.



ఎంపీ అశోక్‌నేతేతో మాట్లాడుతున్న రైతులు

అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దు

మహాముత్తారం: అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దని ఎస్సై సుధాకర్ అన్నారు. మండలంలోని రెడ్డిపల్లిలో ఎస్సై ఆధ్వర్యంలో మంగళవారం కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, గ్రామంలోకి ఎవరైన అనుమానిత వ్యక్తులు సంచరిస్తే వారి వివివరాలను పోలీసులకు తెలుపాలని సూచించారు. మావోయిస్టులకు ఎవరైన సహకరించినట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం యువకులకు క్రీడాసామాగ్రిని పంపిణీ చేశారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

గ్రామంలో గుడుంబా తయారు చేస్తున్నారన్న సమాచారం మేరకు గ్రామంలో ఇంటింటా సోదాలు నిర్వహించి గుడుంబాస్థావరాలపై దాడులు నిర్వహించారు. గుడుంబా తయారీ సామగ్రిని ధ్వంసం చేశారు. దాదాపు 12వందలలీటర్ల బెల్లం పానకాన్ని పారబోశారు. ఎస్సై వెంట సీఆర్పీఫ్, సివిల్ పోలీసులు ఉన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై సుధాకర్

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

కాటారం: సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా గ్రామాల్లో నేరాలను నియంత్రించవచ్చని ఎస్సై చిలుముల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని విలాసాగర్‌లో పోలీస్‌శాఖ ద్వారా ఏర్పాటు చేసిన 13 సీసీ కెమెరాలను సర్పంచ్ జనగామ రమాదేవితో కలిసి ఎస్సై శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. గ్రామాల్లో నిఘా వ్యవస్థను పటిష్ఠం చేయడం కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కెమెరాలు పోలీస్‌శాఖలో మూడో నేత్రం వంటిది అని వంద మంది పోలీసులకు సమానంగా ఒక్క సీసీ కెమెరా నిఘా ఉంటుందని పేర్కొన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో దాతల సహకారంతో పోలీస్‌శాఖ ద్వారా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత భావించాలని అహింస, వివాదాలకు పూనుకోవద్దని సూచించారు. ఏదైన ఉంటే పోలీసుల దృష్టికి తీసుకువచ్చి చట్టపరంగా పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న ఎస్సై, సర్పంచ్

అసత్యపు వార్త ప్రచురించారని ఫిర్యాదు

కాటారం: మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుపై అసత్యపు, నిరాధారణ వార్త ప్రచురించిన ఓ పత్రికపై చర్య తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ యూత్ విభాగం నాయకులు మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కాటారం సీఐ రంజిత్‌రావుకు ఫిర్యాదు లేఖను అందజేశారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుపై పలువురు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయడంతో పాటు మనోభావాలు దెబ్బతీసేలా పోస్టింగులు పెడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారితో పాటు తప్పుడు వార్త ప్రచురించిన ఓ పత్రిక యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని సీఐకి విన్నవించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. రాజకీయంగా శ్రీధర్‌బాబును ఎదుర్కోలేక పలువురు అసత్యారోణలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోడ నరేశ్, చీమల సందీప్, అంగజాల అశోక్, కోడి రవికుమార్, ఉమాశంకర్, గడవేణ దేవేందర్, కిరణ్, రాజు, సంపత్, మహేశ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



సీఐకి ఫిర్యాదు చేస్తున్న నాయకులు

కూలీల సంఖ్య పెంచాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ శంకర్‌నాయక్

కాటారం: ఉపాధిహామీ పథకం పనులకు కూలీలు అధిక సంఖ్యలో హాజరయ్యేలా పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని ఎంపీడీఓ శంకర్‌నాయక్ సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. లేబర్ మొబిలైజేషన్ చేసి కనీసం గ్రామానికి 200 మంది కూలీలు ఉపాధి పనులకు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. గ్రామ పంచాయతీల్లోని నర్సరీల్లో వాటరింగ్ చేయడం, నేషనల్ హైవేలో ఉన్న మల్టీలేయర్ అవెన్యూ ప్లాంటేషన్‌కు వాచర్లతో నీటిని పట్టించడం, మొక్కల సంరక్షణ చర్యలు చేపట్టడంపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీఓ వెంకన్న, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

భూపాలపల్లి రూరల్: జిల్లాలో కురుస్తున్న ఆకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతుల ను ప్రభుత్వం ఆదుకోవాలని తీన్మారన్ మల్ల న్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల పంటలు నష్ట పోయి న రైతులకు ఎకరాకు రూ.10వేలు పరి హారం ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పటి ఇవ్వలేదన్నారు. ఇప్పటినా ప్రభుత్వం పంటలు నష్ట పా యిన రైతులకు వెంటనే పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లన్నటీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల పరిశీలన

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం పలుగులలో నర్సరీ, పల్లె ప్రకృతి వనాన్ని, అంగన్‌వాడీ కేంద్రాన్ని జెడ్పీసీఈఓ రఘువరణ్, ఎంపీడీఓ రవీంద్రనాథ్ మంగళవారం పరిశీలించారు. ఆయన వెంట కార్యదర్శి సమ్మయ్య నాయక్ తదితరులు ఉన్నారు.



పలుగులలోని నర్సరీని పరిశీలిస్తున్న జెడ్పీసీఈఓ, ఎంపీడీఓ

పలిమెల: మండలంలోని నీలంపల్లి, దమ్మూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని నర్సరీలను ఎంపీడీఓ ప్రకాశ్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీల నిర్వహణపై వాచర్లు, పంచాయతీ కార్యదర్శులకు సలహాలు ఇచ్చారు. అనంతరం నీలంపల్లి గ్రామ ప్రజలతో ఆయన మాట్లాడుతూ.. ఉపాధిహామీ పనులకు రావాలని, ప్రభుత్వం ఇస్తున్న ఉపాధిని పొందాలని సూచించారు.

మలేరియా వ్యాప్తిని అరికట్టాలి



గణపురం: అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది



మహదేవపూర్‌లో..

మహదేవపూర్: మలేరియా వ్యాప్తిని అరికట్టాలని వైద్య సిబ్బంది అన్నారు. మండలంలోని అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని ఏఎన్ఎమ్‌లకు, ఆశ వర్కర్లకు హెల్త్ అసిస్టెంట్ మసూద్‌అలీ అవగాహన కార్యక్రమం చేపట్టారు. మలేరియా వ్యాప్తిని అరికట్టడం, ప్రజలు దాని బారిన పడకుండా తీసుకునే జాగ్రత్తలపై వివరించారు.

గణపురం: మండలంలోని చెల్పూరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారిని స్వాతి ఆధ్వర్యంలో సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మలేరియా వ్యాధి రాకుండా ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

వ్యక్తి రిమాండ్

మహదేవపూర్: పోక్సో చట్టం కింద వ్యక్తిని రిమాండ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలో చెందిన ఓ బాలిక అదృశ్యం అయిందని బాలిక తల్లి 20న ఫిర్యాదు చేసింది. ఈ మేరకు దర్యాప్తు చేసి మండల కేంద్రానికి చెందిన తెర్కర్ రవి అనే యువకుడిని పోక్సో చట్టం కింద రిమాండ్ చేసినట్లు సీఐ కిరణ్ తెలిపారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జయశంకర్ భూపాలపల్లి :
9951602872
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎ. మహేష్ (S.R) : 9505555291
పి.చంద్రశేఖర్ (ACO) : 8074606274